క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోండి

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని ఎంజేపీటీ బీసీడబ్ల్యూఆర్‌డీసీ బాలుర డిగ్రీ కళాశాలలో సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆ సీట్లకు ఇంటర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 9 వరకు ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల స్పెషల్ ఆఫీసర్ కె.వీరప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఎల్లారెడ్డిపేటలో విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ఈ కళాశాలలో విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు ఉచిత వసతి, పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫాంతో మెరుగైన విద్య అందిస్తామన్నారు. డిగ్రీలో బీఎస్సీ(బీజెడ్సీ), బీఎస్సీ(ఎంపీసీ), బీఎస్సీ(ఎంపీజీ), బీఎస్సీ(ఎంఎస్టీసీఎస్), బీకాం(సీఏ), బీకాం(బీఏ), బీఏ(ఈపీఎస్‌పీఏ) కోర్సుల్లో ఖాళీలున్నాయన్నారు.

సిరిసిల్లకల్చరల్: ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లో చదువుతున్న పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు ప్రస్తుత విద్యాసంవత్సరానికి స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ కులాల అభివృద్ధి అధికారిణి ఎం.విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులు డిసెంబర్ 31 లోపు వెబ్‌సైట్ ద్వారా తమ వివరాలను నమోదు చేయాలన్నారు.

నిధులు మంజూరు

గంభీరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు జిల్లాపరిషత్ నిధులు రూ.2.80లక్షలు మంజూరైనట్లు ఎంపీడీవో రాజేందర్ తెలిపారు.

గొర్ల కాపరులకు అండగా ప్రభుత్వం


బాధితులను పరామర్శిస్తున్న కేకే మహేందర్‌రెడ్డి

ముస్తాబాద్: గొర్ల కాపరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఆవునూర్‌కు చెందిన మల్లేశం కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. నగదు అందించారు. మల్లేశంకు చెందిన 13 గొర్రెలు విద్యుదాఘాతంతో మృతిచెందగా.. తల్లి అనారోగ్యంతో మంచం పట్టింది. మాజీ జెడ్పీటీసీ గుండం నర్సయ్య, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల్‌కార్ శ్రీనివాస్, సారగొండ రాంరెడ్డి, నక్కల నారాయణరెడ్డి, పొన్నాల ఎల్లారెడ్డి, దేవిరెడ్డి, లక్ష్మారెడ్డి, చాంద్‌పాషా తదితరులున్నారు.

10న మాదిగల ఐక్యవేదిక సదస్సు


బోయినపల్లిలో కరపత్రాల పంపిణీ

బోయినపల్లి: కరీంనగర్ పట్టణంలోని ఇందిరా గార్డెన్‌లో ఈనెల 10న నిర్వహించే మాదిగల ఐక్యవేదిక సదస్సును విజయవంతం చేయాలని పోరాట సమితి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొండ్ర స్వరూప అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నాయకులతో కలిసి ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్‌ను కలిసి మద్దతివ్వాలని కోరారు. నారాయణ, సిద్ధు, తిరుపతి, కత్తెరపాక రవి, సుద్దాల బాబు, పవన్‌కల్యాణ్, గడ్డం నాగరాజు తదితరులున్నారు.

రోడ్డుకు మరమ్మతు


పనులు పరిశీలిస్తున్న తహసీల్దార్, డీఈఈ, ఏఏఈ తదితరులు

బోయినపల్లి(చొప్పదండి): మండల కేంద్రం నుంచి వేములవాడ వెళ్లే దారిలో స్తంభంపల్లి గంజి వాగుపై హైలెవల్ కల్వర్టు నిర్మాణంలో భాగంగా నిర్మించిన తాత్కాలిక రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. శుక్రవారం తాత్కాలిక రోడ్డు మరమ్మతు పనులు నిర్వహించారు. పనులను తహసీల్దార్ పుష్పలత, పీఆర్ డీఈఈ లక్ష్మణ్‌రావు, ఏఏఈ విష్ణువర్ధన్, ఆర్ఐ బాలయ్య, మాజీ జెడ్పీటీసీ పులి లక్ష్మిపతి, అక్కెనపెల్లి కరుణాకర్ తదితరులు పరిశీలించారు.

రేషన్ బియ్యం పట్టివేత


ఆటోలో తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

ఇల్లంతకుంట: ట్రాలీ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పొత్తూరు గ్రామంలో శుక్రవారం ఇల్లంతకుంట ఎస్సై కె.శ్రీకాంత్‌గౌడ్ పట్టుకొని కేసు నమోదు చేశారు. కరీంనగర్ మండలం రేకుర్తి గ్రామానికి చెందిన పత్తి కళ్యాణ్ అనే వ్యక్తి ప్రజల వద్ద తక్కువ ధరలకు రేషన్ బియ్యం కొని ఆటోలో తరలిస్తున్నాడని ఎస్సై తెలిపారు. ట్రాలీ ఆటోను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.



గణేశుడికి

గ్రాండ్ వెల్‌కమ్









వేములవాడ: వేములవాడలో యువతరం కొత్త పుంతలతో గణేశుడికి గ్రాండ్ వెల్‌కమ్ చెప్పారు. అర్ధరాత్రి వరకు పట్టణ శివారులోని బైపాస్ రోడ్డు నుంచి మేన్ రోడ్డు గుండా స్పెషల్ లైటింగ్, స్పెషల్ సౌండ్స్, అభిమాన నాయకుల ఫొటోలు, ఫ్లెక్సీలతో దారిపొడవునా ఆడుతూ.. పాడుతూ తమతమ మండపాల్లోకి గణనాథులను తీసుకెళ్లారు. ఆయా కాలనీలు, వార్డులకు చెందిన మహిళలు సైతం గణేశుడి గ్రాండ్ వెల్‌కమ్‌లో భాగస్వాములయ్యారు. దీంతో పట్టణమంతా పండుగ వాతావరణం నెలకొంది.

లైటింగ్ అదుర్స్

వేములవాడలో వినాయక విగ్రహాల శోభాయాత్ర, మండపాల వద్ద స్పెషల్ లైటింగ్‌తోపాటు అభిమానుల ఫొటోలతో కూడిన లైటింగ్ ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. లైటింగ్ అదుర్స్ అంటూ జనం మెచ్చుకున్నారు.

చందా తిప్పలు

పట్టణంలో దాదాపు 200కు పైగా వినాయక మండపాలు ఏర్పాటు చేస్తుండటంతో.. చోటామోటా నాయకులతోపాటు గల్లీ లీడర్లకు చందాల తిప్పలు మొదలయ్యాయి. అందరికీ చందాలిచ్చేందుకు అవస్థలు పడుతున్నట్లు తమ సన్నిహితులకు చెప్పుకుంటున్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి


ఇల్లంతకుంట: విద్యార్థుల ర్యాలీ


ఎల్లారెడ్డిపేటలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న సభ్యులు


ముస్తాబాద్‌లో మట్టి వినాయకులను అందజేస్తున్న వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు దేవేందర్, ఎస్సై గణేశ్


వేములవాడలో విద్యార్థుల ర్యాలీ

వేములవాడ: పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మట్టి గణపతులను శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట పంపిణీ చేశారు. కమిషనర్ సంపత్‌రెడ్డి, వైస్ చైర్మన్ బింగి మహేశ్, కౌన్సిలర్ నరాల శేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే పూజిద్దామని చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్నారు.

ముస్తాబాద్: హిందూ సనాతన ధర్మాన్ని కాపాడుకోవడంలో అందరూ భాగస్వాములు కావాలని, గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు గూడెపు దేవేందర్ అన్నారు. ముస్తాబాద్‌లో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను శుక్రవారం పంపిణీ చేశారు. ఎస్సై గణేశ్ మాట్లాడుతూ.. గణేశ్ ఉత్సవాల్లో డీజేలకు ఎలాంటి అనుమతులివ్వలేదన్నారు. వీహెచ్‌పీ నాయకులు బాలాజీ, సంతోష్, కూర భిక్షపతి, నగేశ్, చంద్రం, ఉపేంద్ర, శ్రీధర్, మల్లేశం, కృష్ణమూర్తి, రాంరెడ్డి, నరేశ్, శ్రీకాంత్, వెంకన్న, రాజు, నందు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా మట్టి వినాయకులను పంపిణీ చేసి పర్యావరణాన్ని కాపాడుతున్నామన్నారు. నంది కిషన్, సద్ది లక్ష్మారెడ్డి, దుంపెన రమేశ్, రావుల లింగారెడ్డి, రావుల ముత్యంరెడ్డి, రావుల మల్లారెడ్డి, పల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదామంటూ గ్రామాల్లో ర్యాలీ తీశారు. మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కందికట్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాణినికేతన్ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు బస్టాండ్ వరకు ర్యాలీ తీశారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్‌గౌడ్, మహేశ్‌చంద్ర, ఐరెడ్డి ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండెపల్లి గ్రామానికి గాదగోని నిహాంత్, త్రినయ్ అనే చిన్నారులు రావి ఆకులతో, మట్టితో వినాయక ప్రతిమలు తయారు చేశారు. ఓబులాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మేము సైతం అంటూ మట్టి వినాయక ప్రతిమలు తయారు చేశారు.

వేములవాడఅర్బన్: వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు.

సిరిసిల్ల ఎడ్యుకేషన్: పట్టణంలోని నెహ్రూనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మట్టి ప్రతిమలు తయారు చేశారు. ఆధునిక పోకడలతో పర్యావరణాన్ని పాడు చేయొద్దని ప్రధానోపాధ్యాయురాలు భాగ్యరేఖ అన్నారు. నెహ్రూనగర్ జిల్లాపరిషత్ హైస్కూల్లో విద్యార్థులు వినాయక మట్టి ప్రతిమలు తయారు చేసి పలువురికి ప్రదానం చేశారు.

ధాన్యాన్ని మేమే కొనుగోలు చేస్తాం


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఐరెడ్డి చైతన్య

ఇల్లంతకుంట: రానున్న సీజన్లో రైతులు పండించిన వరి, కందులు, పెసర, పొద్దుతిరుగుడు, ధాన్యాన్ని ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్‌లో కొనుగోలు చేస్తామని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐరెడ్డి చైతన్య అన్నారు. శుక్రవారం ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం జరిగింది. చైతన్య మాట్లాడుతూ.. మండల రైతులు తాము పండించిన పంట సిద్దిపేట, కరీంనగర్ మార్కెట్లకు తీసుకెళ్లకుండా ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీలో అమ్మకాలు చేయాలని సూచించారు. వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మార్కెట్ కమిటీ కార్యదర్శి హరినాథ్, డైరెక్టర్లు సామరాజిరెడ్డి, కంకణాల రాంప్రసాద్, మచ్చ రాజేశం, సురేందర్‌రెడ్డి, తాట్ల వీరేశం, సత్యారెడ్డి, తిరుపతి, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌గౌడ్

ఎల్లారెడిపేట: మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, గంజాయిపై ఉద్యమించాలని సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఏఎన్‌బీ సీఐ కృష్ణమూర్తి అన్నారు. ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పోలీసులు, ఆంటీ నార్కోటిస్ బ్యూరో ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై రమాకాంత్, పీసీ మల్లేశం, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

టై, బెల్టులు అందజేత

వేములవాడఅర్బన్: అర్బన్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మినారాయణ సొంత డబ్బులతో టై, బెల్ట్, ఐడీ కార్డులను మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్ చేతుల మీదుగా శుక్రవారం అందించారు.

రగుడులో వైద్యశిబిరం

సిరిసిల్ల అర్బన్: రగుడులో వార్డు కౌన్సిలర్ పోచవేని సత్య ఎల్లయ్య ఆధ్వర్యంలో వైద్యులు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు.

కోనరావుపేట: నాగారంలో వైద్యశిబిరం నిర్వహించారు. పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

మరమ్మతులు పూర్తి చేస్తాం

వీర్నపల్లి: మండలంలో 4 రోజుల నుంచి కురిసిన భారీ వర్షాలతో వన్‌పల్లి, గర్జనపల్లి, శాంతినగర్‌లో దాదాపు 27 విద్యుత్ స్తంభాలు పడిపోగా.. శుక్రవారం చైర్మన్ చిక్కాల రామారావు పరిశీలించారు. భారీ వర్షాలకు దాదాపు రూ.50లక్షల వరకు నష్టం వచ్చిందని అన్నారు. 11 కేవీ 12 విరిగిపోగా.. ఇతర విద్యుత్ స్తంభాలు 15 వరకు ధ్వంసమయ్యాయని, వాటి మరమ్మతు పూర్తి చేస్తామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని సెస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి

గంభీరావుపేట: సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు అన్నారు. మండల కేంద్రంలో ఆరుగురు లబ్ధిదారులకు శుక్రవారం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు.

పూరెల్ల రవీందర్ సంస్మరణ సభ

వేములవాడఅర్బన్: వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూరెల్ల రవీందర్ మరణం తీరని లోటని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి అన్నారు. పట్టణంలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు.

సుప్రీంకోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలి

కోనరావుపేట: ఎస్సీల వర్గీకరణపై తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు తన తీర్పును వెనక్కి తీసుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ మండల కన్వీనర్ మాందాల శ్రీనివాస్, కోకన్వీనర్ మాదాస్ భూమయ్య కోరారు. సుద్దాలలో నూతనంగా కమిటీని నియమించారు. ఎడ్ల సుధాకర్, కులేరు బాబు, అంగూరి సుధాకర్, మాసం జనార్దన్, ఎరవెల్లి ప్రశాంత్, రాజయ్య, నీరటి సంజీవ్, శంకర్, రవీందర్, మహిపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ట్యాక్స్ వసూలు చేసి.. ఎలా ధ్వంసం చేస్తారు?

సిరిసిల్లఅర్బన్: సెల్లార్‌కు సైతం కమర్షియల్ ట్యాక్స్ వసూలు చేసి.. ఎలా ధ్వంసం చేస్తారని బీఆర్‌ఎస్ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఒకరు ఫిర్యాదు చేశారని.. మున్సిపల్ వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్‌కు చెందిన షట్టర్లు కూల్చివేయడం సరికాదన్నారు. దార్ల సందీప్, బుర్ర మల్లికార్జున్, పోచవేని ఎల్లయ్య, అన్నారం శ్రీనివాస్, ఆకుల చిన్న పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన

ఎల్లారెడ్డిపేట: పోక్సో చట్టంపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి హైస్కూల్, గాయత్రీ డిగ్రీ కాలేజీలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా, సైబర్‌క్రైమ్ గురించి వివరించారు. ఎస్సై రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హెల్పర్‌కు గాయాలు

చందుర్తి: మండల కేంద్రానికి చెందిన సెస్ హెల్పర్ తిరుపతిరెడ్డి శుక్రవారం ట్రాన్స్‌ఫార్మర్‌పై నుంచి కింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. వ్యవసాయ పొలాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ తీగ పోయిందని రైతులు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ తీగ వేసి దిగుతుండగా.. ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డాడు. కాలు, చేతులకు గాయాలైనట్లు తెలిసింది. ఆసుపత్రి తరలించి వైద్యం చేయించారు.

కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్లకల్చరల్/సిరిసిల్ల అర్బన్: పట్టణంలోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ జిల్లా శాఖకు శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుగా మామిడాల సమ్మయ్య, తాట్ల వీరేశం, అధ్యక్ష, కార్యదర్శులుగా వడ్నాల శ్రీనివాస్, ఎండీ సమీనా, ఉపాధ్యక్షులుగా అక్కనపెల్లి వినోద్, బొల్లోజు శ్రీనివాస్, కోశాధికారిగా నాగుల కనకయ్య, జాయింట్ సెక్రటరీగా గగ్గూరి దివ్య, మాదాసు ప్రియాంక, పెద్దిరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎలగందుల శ్రీనివాస్, రోహిత్, భాస్కర్, సభ్యులుగా లత, సబ్బని సప్త రుషిని ఎన్నుకున్నారు.



గంభీరావుపేట: మండల కేంద్రంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలోనూ పందులు సంచరిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కాలనీల్లోనూ తిరుగుతున్నాయి. అసలే వర్షాకాలం కాబట్టి వ్యాధులు ప్రబలే అవకాశముంది. అధికారులు చర్యలు తీసుకోవాలి. – రమేశ్, గంభీరావుపేట

సంప్రదించాల్సిన అధికారి రాజేందర్, ఎంపీడీవో, సెల్ నం.: 9989930730

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048, 9705346626

పౌష్టికాహారంతో ఆరోగ్యం


గణేశ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అమృతాహారం పంపిణీ

సిరిసిల్లటౌన్: పట్టణంలోని గణేశ్‌నగర్, తుక్కారావుపల్లె, టీఆర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం ఏఎన్‌ఎం వనజ ఆధ్వర్యంలో పిల్లల బరువును పరిశీలించారు. తక్కువ బరువున్న చిన్నారులకు బాలామృతాన్ని అందించారు. పోషకాహారంపై బాలింతలకు వివరించారు. కట్ట వింధ్యారాణి, సుజాత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ అన్నారు. తిమ్మాపూర్, ఆశిరెడ్డిపల్లె గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక మాస వేడుకలను నిర్వహించారు.

వీర్నపల్లి: గర్జనపల్లి అంగన్వాడీ కేంద్రంలో టీచర్ సుశీల ఆధ్వర్యంలో గర్భిణులకు పోషకాహారం అవగాహన కల్పించారు. ఏఎన్‌ఎం మంజుల సావిత్రి, నవత, జమున తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రకరకాల పోషకాహార పదార్థాలతో ప్రదర్శన నిర్వహించారు.

బోయినపల్లి: స్తంభంపల్లి అంగన్వాడీ 1, 2 కేంద్రాల్లో పోషకాహార దినోత్సవం నిర్వహించారు.

తంగళ్లపల్లి: తాడూర్ అంగన్వాడీ కేంద్రంలో సీడీపీవో సబిత మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, మహిళలు ఆకుకూరలు, పాలు, కూరగాయలతోపాటు పండ్లు తినాలని సూచించారు.


లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న రైతులు


బొప్పాపూర్‌లో కృష్ణహరిని సన్మానిస్తున్న పద్మశాలీ సంఘం సభ్యులు


సన్మానిస్తున్న రెపా ప్రతినిధులు

సన్మానం

ఎల్లారెడ్డిపేట: బదిలీ అయిన ఏఈవో దబ్బెడ లక్ష్మణ్‌ను హరిదాస్‌నగర్‌లో రైతులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. రొడ్డ రామచంద్రం, వంగ మల్లారెడ్డి, గురుక పర్శరాములు, బొల్లు గంగయ్య, చిర్రం నాగరాజు, జలందర్, మల్లేశం, రాజు, జలపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి..

ఎల్లారెడ్డిపేట: రాచర్లతిమ్మాపూర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న రాచర్లబొప్పాపూర్‌కు చెందిన గాలిపెల్లి కృష్ణహరి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోగా.. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షులు రామ భీమేశ్వర్, సభ్యులు గాలిపెల్లి మల్లేశం, లగిశెట్టి నందం, నవకోటి శ్రీనివాస్, దేవానందం, సతీష్, పర్శరాములు, నారాయణ, రవి, శ్రీనివాస్, దూడం రాజు, మార్కండి, రామ భిక్షపతి, అరవింద్, మునుస్వామి, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కనమేని ఎల్లారెడ్డిని శుక్రవారం రెపా(రెడ్డి ఎంప్లాయిస్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్) ప్రతినిధులు సన్మానించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో శాలువాతో సత్కరించారు. మోతె దేవిరెడ్డి, ముత్యాల వెంకటరెడ్డి, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, బాపురెడ్డి, వెంకటరెడ్డి, దడిగెల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: బండపల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు అమృతలాల్, ఉపాధ్యాయుడు గణేశ్‌ను సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు ఆనందరెడ్డి, జువ్వాడి అనిల్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు.

స్కూల్ గేమ్స్ విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ఎంఈవో బన్నాజీ

ముస్తాబాద్: స్కూల్ గేమ్స్‌ను విజయవంతం చేయాలని మండల విద్యాధికారి బన్నాజీ అన్నారు. మండల వనరుల కేంద్రంలో పీడీ, పీఈటీలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈనెల 11 నుంచి 13 వరకు స్కూల్ గేమ్స్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. నోడల్ ఆఫీసర్ రాజిరెడ్డి, పీడీ బుచ్చిరెడ్డి, అనిల్, పీఈటీలు రాజశేఖర్, శ్రీనివాస్, పర్శరాములు, శ్యాంసుందర్, స్వప్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: ఈనెల 11 నుంచి మండలస్థాయి ఎస్జీఎఫ్ పోటీలను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి దూస రఘుపతి, కోనరావుపేట హైస్కూల్ హెచ్ఎం రాజేశం తెలిపారు. కోనరావుపేటలో మండల వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. నిజామాబాద్‌లోని ఉన్నత పాఠశాల మైదానంలో అండర్–14, అండర్–17 విభాగాల్లో బాలబాలికలకు మండలస్థాయి టోర్నమెంట్‌తోపాటు ఎంపిక నిర్వహిస్తామన్నారు. 11న బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు, 12న బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలుంటాయన్నారు.

సమావేశం

ఇల్లంతకుంట: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై వారితో చర్చించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచించారు. ఇందిరమ్మ కాలనీలోని పలు వీధుల్లో పర్యటించారు.